

# మా సందేశం

## (Our Message)

Author
**Javed Ahmad Ghamidi**

Translation
**Mushtakh Ahmad Abhilash**

ధర్మం, సర్వశక్తిమంతుడైన దేవుని మార్గదర్శకత్వం. దానిని ఆయన మొదటి మానవునిలో జన్మతః స్వాభావికంగానే పెట్టేశాడు. దానినే తరువాత తన ప్రవక్తల ద్వారా అవసరమైన అన్ని వివరాలతో మనిషికి అందిస్తూ వచ్చాడు. ఈ పరంపరలో చివరి ప్రవక్త ముహమ్మద్(స). అందువల్ల, ధర్మానికి చెందిన ఏకైక మూలాధారం (Source) ప్రవక్త ముహమ్మద్ కార్యాకలాపాలే కాగలవు. కనక ఆయన తన మాటల, చేతల, ప్రసంగాలతో ఏదైతే తెలియజేశారో దానిని మరియు ఆయన దేనినైతే ఆమోదించారో దాన్ని మాత్రమే సత్య ధర్మం అని నిర్ధారించాలి.

1. కనక ఈ ధర్మాన్ని విశ్వసించి, తమ వ్యక్తిగత మరియు సామూహిక జీవితాలను దానికనుగుణంగా ప్రక్షాళన చేసుకోవాలని మేము సకల మానవాళిని కోరుతున్నాము. ఎవరైతే ఈ ఆహ్వానాన్ని అంగీకరిస్తారో వారికి లభించే ప్రతిఫలం దేవుని స్వర్గం. దాని వైశాల్యం విశ్వం అంత ఉంటుంది. అక్కడ; జీవితంతో మరణం, ఆనందంతో దఃఖం, సంతృప్తితో అసంతృప్తి, సౌఖ్యంతో కష్టం మరియు ఆశీర్వాదంతో శాపం అనే ప్రతికూల విషయాల ప్రసక్తే ఉండదు. వారి విశ్రాంతి–భద్రతలు, వారి పగలు–రాత్రులు, అమరం. వారి అందం–వారి ఆనందం అమర్త్యం మరియు వారి పరిపూర్ణత శాశ్వతం. అల్లాహ్ తన సేవకుల కోసం దానిలో ఏది సిద్ధం చేసి ఉంచాడో దానిని ఏ కన్నూ చూడలేదు, ఏ చెవీ వినలేదు ఏ మనస్సూ ఊహించలేదు.

2. ప్రస్తుతం ఈ ధర్మాన్ని విశ్వసించి ఉన్న వారికి మా సందేశం ఏమిటంటే దేవుని ఆ స్వర్గం పొందాలనుకునే వారు, తన ఆచరణను తమ విశ్వాసానికి అనుకూలంగా మలచుకోవాలి. దేవుని మరియు తోటి మానవుల హక్కులను పూర్తి నిజాయితీతో మరియు చిత్తశుద్ధితో చెల్లించాలి. ఇంకా ఎవరి ప్రాణానికి, ఆస్తికి, గౌరవానికి ఎలాంటి హానీ తలపెట్టకుండా జాగ్రత్త పడాలి.

3. తమ పరిసరాల్లో తమ కార్య క్షేత్రంలో వారు పరస్పరం మేలు కోసం హితవు చేస్తూ, కీడు నుండి నిలువరిస్తూ ఉండాలి. ఇది వారి ప్రభువు వారిపై విధి చేసిన కర్తవ్యం. దీనిని తండ్రి కుమారుని కోసం కుమారుడు తండ్రి కోసం, భర్త భార్యా కోసం భార్యా భర్త కోసం, అన్న చెల్లాయి కోసం చెల్లెలు అన్న కోసం, స్నేహితుడు స్నేహితుని కోసం, పొరుగు వాడు పొరుగు వాని కోసం నిర్వర్తించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి ఒక్కరూ తమ తోటి వారి పట్ల ఈ కర్తవ్యాన్ని కలిగి ఉండాలి. కనక ఎక్కడైనా తమ సంబంధీకుల్లో ఎవరైనా ధర్మ విరుద్ధంగా ప్రవర్తించాడని తెలిస్తే, వారు తమ అవగాహన తమ శక్తిమేరకు ధర్మ మార్గాన్ని అనుసరించమని వారికి హితవు చేయాలి.

4. ధార్మిక, ప్రాపంచిక విషయంలో వారి భావావేశాలు, పక్షపాతాలు, ప్రయోజనాలు మరియు ఆకాంక్షలు, ఒకవేళ వారికి న్యాయం నుండి తొలగించాలని ప్రేరేపించినప్పటికీ వారు సత్యం, న్యాయంపైనే స్థిరంగా ఉండాలి. అంటే ఎవరైనా సాక్ష్యం ఇవ్వమని కోరితే, వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి అయినాసరే వారు దానిని నెరవేర్చాలి. సత్యమే పలకాలి, సత్యం ముందు తల వంచాలి. న్యాయానికి సాక్షులుగా ఉండాలి. ఇంకా తమ విశ్వాసం మరియు ఆచరణలో న్యాయాన్ని తప్ప మరి దేనినీ అంగీకరించరాదు. హింసా దౌర్జన్యాల (persecution)కి ప్రతిగా హింసా దౌర్జన్యాలను అవలంబించరాదు.

5. వారు హింసాదౌర్జన్యాలకి బదులు సహనాన్ని ఓర్పును ప్రదర్శించాల్సి ఉంది.

6. ఎక్కడైతే ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయో అలాంటి ప్రదేశాలను వదిలి, తమ ధర్మాన్ని ఆచరించే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉన్న ప్రదేశానికి వలస పోవాలి.

7. అల్లాహ్ సహాయంతో, ప్రస్తుత కాలంలో హమీదుద్దీన్ ఫరాహి మదర్సాకి చెందిన గొప్ప పండితులు– ధర్మశాస్త్రం (ఫికాహ్), సాహిత్యం (కలాం), తత్వశాస్త్రం (ఫల్సఫహ్) మరియు మార్మికత (తసవ్వుఫ్) లాంటి అన్ని విషయాల కాలుష్యం నుండి సత్య ధర్మాన్ని వేరు చేసి, స్వచ్ఛమైన **ఖురాన్** మరియు **సున్నత్**'ల ప్రాతిపదికన ప్రక్షాళన చేసి అందించారు. దాని ప్రచార ప్రచురణ, దానికి అనుగుణంగా ప్రజల విద్యా శిక్షణలు మరియు దాని వెలుగులో ముస్లింల ధార్మిక ఆలోచనను పునఃనిర్మించటం ఒక గొప్ప పరిశ్రమ. తమ మద్దతు, సమయం మరియు తమ వనరులతో ఈ పరిశ్రమలో మాకు సహాయం చేయమని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. అలా చేయటమే దేవుని సత్య ధర్మానికి అసలైన సహాయం (నుస్రత్) అవుతుంది. నిజమైన విశ్వాసికి దీనికి మించినది మరొకటి ఏదీ ప్రియతరమమైనది కాకూడదు.